క
థ

ఆంధ్రప్రభ వంగూరి ఫౌండేషన్

అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల కథల పోటీలో 5000 రూపాయలు

బహుమతి పొందిన కథ

10

# నివాళి

'ఏవండీ!' ఈ విషయం విన్నారా?' రుక్మిణి హడావుడిగా వచ్చి పుస్తకం చదువుకుంటున్న క్రిష్ణారావు పక్కనే కూర్చుంటూ అంది

''ఏమిటీ?'' అని అడగబోయే లోపల తనే ''మీ స్నేహితుడు వాసుదేవమూర్తి, వాళ్లబ్బాయి వల్లభ్‌ని మిలటరీ ట్రైనింగ్‌కు పంపుతున్నాడట?'' అంది.

క్రిష్ణారావు పెద్దగా ఆశ్చర్య పడలేదు. ఎందుకంటే అది అతనికి తెలిసన విషయమే

''చూడండి పాపం, అతని భార్య 'రమ', ఉన్న ఒక్కగానొక్క కొడుకుని మిలటరీకి పంపలేక కన్నీరు మున్నీరుగా రాత్రింబవళ్లు చాలా ఏడుస్తుందట? 'కాని ఆ మొండి మనిషి వింటేగా? ఒక్కటే పట్టుదల. ఎల్లుండే ప్రయాణం అంట'' రుక్మిణి చెప్పుకుంటూ వెళ్లిపోతుంది.

'అబ్బా! రుక్మిణి, నీలా 'రమ' అంత అధైర్య వంతురాలు కాదులే'


వాసుదేవమూర్తితో తన తొలి పరిచయం అతని కళ్లముందు మెదిలింది

- శ్రీమతి కె. వాసవదత్త రమణ

ఆఫీస్‌కు వెళ్లగానే

'రండి క్రిష్ణారావు గారు? మీరు లేట్ అయ్యారు, ఇప్పుడే అందరి పరిచయాలు అయ్యాయి.

'వీరు వాసుదేవమూర్తిగారు అనకాపల్లి బ్రాంచి నుంచి ట్రాన్స్‌ఫర్ అయ్యి ఈవాళే మన ఆఫీస్‌లో జాయిన్ అయ్యారు.



వీరు క్రిష్ణారావుగారు, మేనేజర్ పరిచయం చేసాడు అతనికి.

తెల్ల చొక్కా, లూజ్ ఫేంట్, కొద్దిగా పెరిగిన గడ్డం, కళ్లద్దాలలో అతన్ని చూడగానే క్రిష్ణారావుకి ఎందుకో అంత మంచి అభిప్రాయం కలుగలేదు. అసలే ఆఫీస్‌కు లేటుగా వచ్చేయడమో కొద్దిగా చిరాగ్గాను ఉందతనికి తల పంకించి ఊరుకున్నాడు.


'నమస్కారం!' రెండు చేతులు జోడించి గంభీరమైన స్వరంతో అన్నాడు వాసుదేవమూర్తి ఆ స్వరానికి చటుక్కున తలెత్తి, తెలియకుండానే నమస్కరం పెట్టాడు క్రిష్ణారావు, నమస్కారం వాసుదేవమూర్తిగారు వెల్ కమ్ టు ఆఫీస్ అంటూ

నన్ను వాసుదేవ్ లేదా వాసు అనండి చాలు సింపుల్‌గా మళ్లి అతనే అన్నాడు చిరునవ్వుతో

ఆ స్వచ్ఛమైన నవ్వులో ఏదో ఆకర్షణ ఉంది. రూపానికి, ప్రవర్తనకి ఎంత తేడా ఆశ్చర్యంగా మనస్సులో అనుకున్నాడు క్రిష్ణారావు

వాసుదేవమూర్తి గారు, ఇదిగో మీ సీట్!! మీరు అటండ్ అవ్వాల్సిన వర్కుల గురించి క్రిష్ణారావు గారు అన్ని వివరంగా చెబుతాడు బెస్ట్ ఆఫ్ లక్ అంటూ మేనేజర్ తన కెబిన్‌లోకి వెళ్లిపోయాడు.

క్రిష్ణారావు అతని టేబుల్ అంతా దుమ్ము ధూళిగా ఉండటం చూసి, ఒక్క క్షణం ఆగండి, అంటూ అదెమ్మ అటండెర్ కోసం కేకపెట్టాడు.



అటెండర్ గబ గబ వచ్చి గుడ్డతీసుకుని వచ్చి శుభ్రం చేయబోతుంటే 111 వారించి వాసుదేవ్ తనే ఆ పాత గుడ్డ తీసుకుని నీళ్లు జల్లి అంతా నీట్‌గా తుడిచి, చేతులు కడుక్కుని వచ్చి తన సీట్లో కూర్చుంటూ.

అన్నట్లు, నీ పేరేమిటి అదెమ్మ కదూ, ఈ టేబుల్ రోజూ తుడవాల్సింది పొద్దున్నే కదా!' సీట్లో వెనక్కి వాలి అన్నాడు వాసుదేవమూర్తి.

'అవును సార్, కాని ఇంకా ఎవరు మీ సీట్‌లో జాయిన్ అవ్వలేదని' చిన్నగా నసిగింది అదెమ్మ

'సరే, అదీ నిజమే అనుకో, అయితే నాకు ఒక్క చిన్న సందేహం? అదే నీకు ఒంట్లో బాగోలేదనుకో, ఇంట్లో వంట చేయవా, అసలు వంటింట్లోకే వెళ్లవా, పిల్లల్ని స్కూలుకి తయారు చేసి పంపటం, గదులు తుడవటం ఇలాంటివి కూడా ఇంట్లో ఏం చేయవా? అలాగే కూర్చుంటావా?

అదేం మాటండీ, అన్నీ చేస్తాను! అంతే కాని నాకు అనారోగ్యం అయితే పిల్లల్ని ఇబ్బంది పెడతాను కుంటున్నారా? నా ధర్మం నే తప్పుతానా ఏంటి?అంది.

'మరీ, అదే ధర్మం నెల నెలా ఒకటిన టంచనుగా ప్రభుత్వ జీతం తీసుకుంటున్న మనకీ వర్తిస్తుందిగా? అదెమ్మను సూటిగా అడిగాడు.

అదేంటి బాబు, ఏదో ఒక్క రోజు. పొరపాటు అంతే కాని...విసుగ్గా అందామె

క్రిష్ణారావుకి అతని ప్రవర్తన కొద్దిగా వింతగా, తేడాగా అనిపించింది.

"ఏదో ఒక్క రోజు అన్నీ సాకులు ఇక నుంచి మళ్లీ నే ఎప్పుడూ వినకూడదూ, అదెమ్మ, మన ఇంట్లో మనం ఎంత శుభ్రంగా ఎలా ఉంటామో, మన ఇల్లు ఎలా ఉంచుకొంటామో అలాగే మన ఆఫీసు కూడా అద్దంలా ఉంచాలి సరేనా!" అతని స్పీచ్‌కి అయిష్టంగా తలూపింది అదెమ్మ

"నేను లోపలికి వచ్చేటప్పటికి నువ్వు బటయ స్టూల్ మీద కూర్చొని పక్క సెక్షన్ వాళ్లతో బాతాఖాని కొడుతున్నావు? అదిగో ఆ పక్కన చూడు, ఆ ఫైల్ నిండా దుమ్మేంటీ? ఆ మెట్ల దగ్గర అంత తడిగా ఎందుకు ఉంది??? ఇవ్వన్నీ నువ్వు రోజూ చేయాల్సిన పనులే కదా! ఇక నుంచి నీ డ్యూటీ నువ్వు సరిగా చేయి మళ్లి ఎప్పుడు నాతో చెప్పించుకోకు" నేను ఏదీ చెప్పినా ఒక్క సారే చెబుతాను రెండోసారి కాగితం మీదే పెడతాను హెచ్చరికగా అన్నాడు.

అదెమ్మ వచ్చిన కోపం దిగమింగు కొంటూ బయటకు వెళ్లిపోయింది ఇంత చిన్న విషయానికి అంత పెద్ద లెక్చరా అని మనసులో అనుకుంటూ సరే రండి, అలా కేంటినుకు వెళ్లి కాఫీ తాగేసి వద్దాం! క్రిష్ణారావు హుషారుగా అంటూ అతని భుజం మీద చేయి వేసాడు.

'క్రిష్ణారావుగారు, ఇప్పుడు టైమ్ 11.30 అయ్యింది. మన లంచ్ టైమ్ 1.30కి అప్పుడు కేన్‌టీన్‌కి వెళ్లి వద్దాం ప్రస్తుతం మనం డ్యూటీలో ఉన్నాం కాబట్టి ఆఫీస్ పని చేద్దాం!

స్పష్టంగా అన్నాడు వాసుదేవ్

క్రిష్ణారావు ఖంగుతిని. 'అలాగేలెండి! ఇప్పుడే డ్యూటీకి రిపోర్ట్ చేసారు కదా అని సరదాగా ఆఫర్ చేసాను

వద్దండి! అలాంటి ఆఫర్స్ మనం ఎప్పుడూ ఎవ్వరికి ఇవ్వకూడదు, అలాగే డ్యూటీలో ఉండగా, ఎవ్వరి దగ్గర్నుంచి తీసుకోకూడదు. మనది చాలా రెస్ పాన్స్ బులిటీ జాబ్, చాలా ఆచితూచి అడుగెయ్యాలి.

క్రిష్ణారావు ఇంకేం మాట్లాడలేక 'భలే వింత మనిషే! అనుకుని నవ్వుకుంటూ తన సీట్లోకి వెళ్లి కూర్చు న్నాడు. కాసేపటికి, క్రిష్ణారావుగారు రండి ఒక్కసారి ఆఫీస్‌లో ఈ ఫైల్‌లు అన్ని నాకు చెప్పండి పిలిచాడు వాసుదేవమూర్తి.

ఇవాళే కదా జస్ట్ జాయిన్ అయ్యింది. రేపట్నించి అన్ని చెబుతాడులెండి, కాస్త రెస్ట్ తీసుకోండీ పూట. త్వరగా వెళ్లిపోండి ఇంటికి, అసలే కొత్త అద్దె ఇల్లు వెతుక్కోవాలి కూడా కదా! సూపర్‌టెన్‌డెంట్ అన్నాడు వెనుక నుంచి. అయిపోయిందీ ఇవాళ సూపర్‌టెన్‌డెంట్ పని, ఈ వాసుదేవ్ చేతిలో అనుకున్నాడు క్రిష్ణారావు మనసులో వాసుదేవ్ ఆయన సీటు వైపుకు వెళతుంటుంటే

థ్యాంక్స్ క్రిష్ణారావుగారు. మంచి ఇల్లు చూసి పెట్టారు. చక్కగా ఇంటి ముందు చాలా ఖాళీ జాగా ఉంది. సామాన్లు దింపుకుంటూ అన్నాడు వాసుదేవ్‌మీరేమీ అనుకోకపోతే, క్రిష్ణ అనండి సరిపోతుంది అని నవ్వాడు క్రిష్ణారావు.

అసలు మీరు కూడా వద్దు నన్ను వాసు అన్నా ఓకే మంచం పడకగదిలోకి చేరుస్తూ ఆయాసంగా అన్నాడు.

ఎవరన్నా మనుష్యుల్ని పెట్టుకోండి. సామాన్లు మోయడానికి అనబోయి మళ్లీ దానికేం సోది చెబుతాడో అని మారు మాట్లాడలేదు క్రిష్ణారావు.

క్రిష్ణా! ఇవాళ నువ్వు రెడ్ సిగ్నల్ ఉండగా, మళ్లి బైక్ మీద ముందుకు వెళ్లిపోయావు. నేనీ వెనకే ఉన్నాను కొంచెం కోపంగా అన్నాడు వాసు.

సూపర్‌డెంట్ పరిహాసంగా ఏదో అనబోతుంటే, క్రిష్ణారావు ఆయన్ని వారించి, సారీరా ఆఫీసుకు టైమ్ అయ్యిందన్న కంగారులో అలా చేసాను, ఇంకెప్పుడు రిపీట్ చేయను అన్నాడు.

దీనికి పనిష్‌మెంట్ ఈ వారంలో ఆఫీస్‌కి అరగంట ముందుగా వచ్చి వర్క్ స్టార్ట్ చేయాలి

ఓకే డన్ వాసు చిరునవ్వుతో అన్నాడు క్రిష్ణారావు వాళ్లద్దర్ని విడ్డూరంగాచూసాడు సూపర్‌డెంట్!

క్రమంగా వాసుదేవ్ సిస్టమ్‌కి ఆఫీస్‌లో అందరు బాగా అలవాటు పడిపోయారు ఆఖరికి అదెమ్మ కూడా, ముందు కొద్దిగా పాత పద్ధతిలోనే సగం సగం పనిచేసినా, ఆమె కొడుకు ఇంటర్ ఫీజు కోసం వాసు ఆఫీసంతా తిరిగి డబ్బు సేకరించి, ఆ అబ్బాయి చదువుకి సహాయ పడటంలో ఆమె అతని సాయానికి కరిగిపోయింది...దాంతో ఆఫీసు శుభ్రంగా తయారైంది.

క్రమంగా వాసుదేవ్ సిస్టమ్‌కి ఆఫీస్‌లో అందరు బాగా అలవాటు పడిపోయారు ఆఖరికి అదెమ్మ కూడా, ముందు కొద్దిగా పాత పద్ధతిలోనే సగం సగం పనిచేసినా, ఆమె కొడుకు ఇంటర్ ఫీజు కోసం వాసు ఆఫీసంతా తిరిగి డబ్బు సేకరించి, ఆ అబ్బాయి చదువుకి సహాయ పడటంలో ఆమె అతని సాయానికి కరిగిపోయింది...దాంతో ఆఫీసు శుభ్రంగా తయారైంది.

అంతకన్నా గొప్పగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే, కొద్ది నెలలకి, అదెమ్మ నెల నెలా తన జీతంలో రూ50 తన ఇంటి వీధి చివర బట్టలు కుట్టే సాయిబు కూతరు పుస్తకాలకి, చదువుకి సాయం చేయడం మురికి నీరు రోడ్డు మీద వైతరణిలా ప్రవహిస్తుంది. ఇది నా రెండో కంప్లెంట్. మీరింత వరకు అటండ్ అవ్వలేదు. వాసుదేవ్ మాట్లాడుతుంటే అతనుండేది ఎక్కడో వీధి నెం. 6లో ఎందుకండీ వీధి నెం. 1లోని మురికి నీటి గొడవ అంటు తొలినాళ్లలో అతన్ని వెక్కిరించిన వాళ్లే.

అతి కొద్ది రోజులలో...

వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర బిచ్చగాళ్ల గొడవ ఎక్కువైంది. ప్రశాంతత కరువైంది. ఏక్షన్ తీసుకోండి అనో మూడు రోజులుగా మా నల్లా రావడం లేదు. రీజన్ ఏమిటి? మరీ మా వీధికి వాటర్ ట్యాంకర్ రెండు పూట్లా పంపరా అనే నిత్య ఫోన్‌లు కంప్లైట్‌తోమా ఆఫీస్‌లోనే కాకుండా, అందరి మనస్లో, అందరి కుటుంబాల్లో నిశ్శబ్ద విప్లవం పాకింది.

ఓ సాయంత్రం పూట, వాసుదేవ్ ఇంటికి ఎప్పుడు వెళ్లలేదు. వాడు చాలా సార్లు పిలిచాడు, ఓ సారి వెళ్ళి వద్దాం పద, వాళ్లది మన డాక్టరుగారింటి చివర ఇల్లే! అంటూ భార్యని తీసుకుని వాసు ఇంటికి బయలుదేరాడు క్రిష్ణారావు.

ఇంటి ముందు అప్పుడే నీళ్లు జల్లి ముగ్గేసారేమో మట్టి వాసనలో కలసిన గాలి ముక్కుకి సోకింది. అందమైన రంగవల్లి కంటికి ఆహ్లాదంగా, ఇల్లాలి అభిరుచికి చిహ్నంగా ఉంది. లోపలి కెళ్లిన క్రిష్ణారావు దంపతులు ఆశ్చర్య పోయారు. గట్టిగా పట్టుకుని పది సామాన్లు కూడా లేవు ఇల్లంతా ఖాళీగా వుంది.

రండి! అంటూ చాపలేసి వాసు దంపతులు సాదరంగా ఆహ్వానించారు దొడ్లో తులసికోటలోని దీపం మెరుస్తుంది. సాంబ్రాణి సుగంధం ఇల్లాంతా వ్యాప్తి చెంది ఉంది.

నా భార్య రమ పరిచయం చేసాడు వాసు.

మనిషి అంత రూపవతి కాదు కాని చాలా ఒబ్బిడిగా ఉంది. మెళ్లో చిన్న గొలుసు, చేతి నిండా గాజులు, పెద్దగా బంగారం ఉన్నట్టుగా అనిపించలేదు. అదే రుక్మిణి వజ్రపు ముక్కుపుడకతో, బంగారు గాజులతో అందంగా మెరిసిపోతోంది. మనసులో గర్వంగా అనుకున్నాడు క్రిష్ణారావు. వేడి పాలు తెచ్చి ఇచ్చింది రమ. మీ ఇంట్లో కాఫీలు అలాంటివి అలవాటు లేవండీ! అతిథిలకి ఎండ వేళన వస్తే మజ్జిగ, చల్లని వేళ పాలు వాసు మాటలకి పలు వరుస తళుక్కుమనేలా చిన్నగా నవ్వింది రమ. మా అబ్బాయి వల్లభ్ పరిచయం చేసాడు వాసు. చురుగ్గా, హుషారుగా ఉన్నాడా కుర్రాడు.

ఒక్కడేనా? రుక్మిణి అంది ఆరాగా

అవునండీ! ఒక్కడే! సర్దార్ వల్లభాయ్ పటేల్ అంటే మావారికి విపరీతమైన అభిమానం. అందుకే ఆ పేరు పెట్టుకున్నారు.

మాకు ఓ అబ్బాయి, ఓ అమ్మాయి

రుక్మిణి మాటలకి అలాగా పిల్లల్ని కూడా తీసుకరావాల్సింది సరదాగా! అంది రమ.

అయ్యో సాయంత్రం వాళ్లకి ఇంట్లోనే ట్యూషన్స్ ఉన్నాయి. అందుకే చదువులు పాడవుతాయని ఎప్పుడూ ఎక్కడికి ఎవరింటికి కూడా తీసుకురాము నిజానికి అసలు మాకు కూడా ఎప్పుడు కుదరదు. నిత్యం వాళ్లతోనే సరిపోతుంది అంది రుక్మిణి.

కాసేపు మాట్లాడి ఇంటికి తిరిగి వచ్చేస్తుంటే, ఏవండీ, మీకంటే అతను పెద్ద ఆఫీసర్ అన్నారు. మరి ఇల్లు, వాళ్లు ఇలా ఉన్నారు అంది. ఏమో, అతనికి ఏవన్నా ఇతర బాధ్యతలు అవీ భుజాన ఉన్నాయేమో రుక్మిణి క్రిష్ణారావు భుజాలు ఎగరేస్తూ అన్నాడు కాని ఆ ఇతర బాధ్యతలు ఏమిటో తెలిసింది క్రిష్ణారావుకి, వాసు జీతాలు పేబిల్ అడిటేల్‌లో చూస్తుంటే...

నెలకి సి.ఎం. రిలీఫ్ ఫండ్స్ రూ.1000-/, బాలికా సేవసదన్‌కి రూ.1000-/, వృద్ధాశ్రమానికి రూ.1000-/, ఇలా అందరికి పంచేస్తూ. కేవలం సగం జీతం మాత్రమే వాసు ఇంటికి తీసుకు వెళ్తున్నాడు. ఆశ్చర్యపోయాడు క్రిష్ణ ఏమిటతను అనుకుంటూ

కాస్త చనువు పెరిగాక, మరి కొన్ని నెలలకి, వాసు, ఏంట్రా ఇది,

మరీ అంత దేశభక్తా, లేదా మరీ ఇంత సమాజ సేవా, కొంత ఇంటివిషయం కూడా పట్టించుకోవాలోయ్ నీకు కోరికలు ఉండకపోవచ్చు కాని ఇంట్లో రమకి, వల్లబకి ఏవన్నా ఆశలు ఉండవచ్చు కదాష! అన్నాడు నెమ్మదిగా

ఈ ఆదివారం ఖాళీగా ఉంటే నాతో గడపరా క్రిష్ణా అలాగే మూడు డజన్లు అరటిపళ్లు తీసుకురా అన్నాడు వాసు చిన్నగా నవ్వుతూ. బాలికా సేవ సదన్ ముప్పై మందికి పైగానే ఉన్నారు ఆడపిల్లలు అంతా 13-14 ఏళ్లలోపే వయసును, వారి అభిరుచిని బట్టి, వాళ్లని మూడు గ్రూపులుగా విడదీసాడు వాసుదేవ్!

బాగా చిన్న పిల్లలకి వల్లబ్ పిట్ట కథలు, చిన్న చిన్న లెఖ్ఖలు కాసేప ు చెప్పి, కొన్ని ఆటలు ఆడించాడు అదేటైములో పెద్ద పిల్లలకి క్విజ్ పోటి పెట్టి లెక్కల్లో చిట్టి చిట్కాలు, ఇంగ్లీషులో గ్రామర్ కాసేపు చెప్పాడు క్రిష్న

చదువు మీద అసలు దృష్టి కాని, ఆసక్తి కాని లేని పిల్లలకి రమ, చిన్న చిన్న కుట్లు, ముగ్గులు, వంట చిట్కాలు చెప్పి సాయంత్రం వరకు వాళ్లని ఉత్సాహంగా, హుషారుగా చేసింది.

క్రిష్ణారావు చేత అందరికి అరటి పళ్లు, వల్లబ్ చేత తను తెచ్చిన బిస్కట్స్ తీపి గవ్వలు ఇప్పించాడు వాసు. నెలలో రెండు ఆదివారాలు, వీళ్లు కుటుంబం ఇక్కడే ఇలాగే ఈ అనాథ పిల్లలతో గడుపుతారని తెలసి క్రిష్ణారావు అవాక్క పోయాడు.

బయలుదేరి వస్తుంటే, ఆ ఆడపిల్ల కళ్లలో వెలిగే దీపాలు ముందు, ఆ ఉత్సాహపు జలపాతాల ముందు ఆ రోజు సాయంత్రపు సూర్యుడు కూడా వెలవెలబోయాడు అనుకున్నాడు క్రిష్ణారావు.

మా ఇంటి దాకా వచ్చి వెళ్లు...చాలా రోజులైంది కదా వచ్చి! క్రిష్ణ భుజం చుట్టూ ఆత్మీయంగా చేయి వేస్తూ అన్నాడు వాసు. వాళ్లింటి గేటు తీస్తూ మళ్లీ ఆశ్చర్యపోయాడు క్రిష్ణ

ఇంటి ముందు ఉన్న కొద్దిపాటి జాగాలో చిక్కుడు, గుమ్మడి సొర పాదులు చక్కగా పైకి వరండాలో పాకి ఉన్నాయి. ఓ పక్కన వంకాయలు, టమాటాలు బరువుకి మొక్కలు వంగి ఉన్నాయి. ఓ పక్కన వంకాయలు, టమాటాలు బరువుకి మొక్కలు వంగి ఉన్నాయి. గులాబీలు, బంతిపూలు సువాసనలతో వాతావరణాన్ని ఆహ్లాద బరితం చేస్తున్నాయి.

రమ, బల్లబ్ కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్లిపోయారు.

దా కూర్చో అంటూ వాసు

క్రిష్ణా! ఓ సారి వివేకానందుడ్ని విద్యార్థులు అడిగారట. నిజమైన దేశభక్తి అంటే ఏమిటి? అని???

దానికి సమాధానం చెబుతూ ఏమన్నాడో తెలుసా???

మన తరగతి గదిలోంచి బయటికి వెళ్లే ముందు లైటు, ఫ్యాను ఆర్పి మనం రోజు కనుక వెళితే అదే 'దేశభక్తి' అన్నాడు.

మన తరం మన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలి. ఇప్పుడు మన దేశానికి తక్షణం కావాల్సింది అదే గ్రూపులు కాదు, నినాదాలు కాదు, సమైక్య సభలు కాదు, మన ఇంటి పని మనం సక్రమంగా చేసుకోవడం, మన చుట్టూ ఉన్న వీధిని శుభ్రంగా ఉంచుకోవడం, మన పిల్లల్ని క్రమశిక్షణగా పెంచుకోవడం, నిడాంబరంగా జీవించగలగడం, వ్యసనాలని వదిలించుకోవడం, మనిషి మనిషికి మధ్య బంధాన్ని డబ్బుతో కాకుండా ప్రేమతో ముడి వేసుకోవడం, ఇదిరా దేశభక్తి అంటే! ఇప్పుడు మనం చూపించుకోవాలంటే చేయాల్సింది అంతే! అది చాలు.

ఒరేయ్ క్రిష్ణా పొట్ట నింపుకోవటానికి పట్టడన్నం చాలురా! కోట్లు మూట కట్టుకుని బ్యాంకుల్లో దాచుకొని ఏం సాధిస్తాం! చస్తూ అది కట్ట కట్టుకొని మనతో తీసుకు పోగలమా? చెప్పు?? పెరట్లో ఉన్న అరిటా కుని కోసుకుని ఇంత వేడన్నం కడుపునిండా తింటే ఈ రోజు గడిచిపోతుంది?? అది చాలురా!!



పద ఇవాళ నీ భోజనం మా ఇంట్లోనే! అంటూ వాకిట్లోని నాలుగు వంకాయలు, టమోటాలు, కోసి చాకుతో కూరలు తరిగి వంటింటి గుమ్మం దగ్గర పెట్టాడు వాసు. వాసు మాటల్ని క్రిష్ణ సంభ్రమంగా వింటూ తల ఊపి చూసాడు. రమ స్నానం చేసి వచ్చింది ఇంటి ముందు పేడ కళ్లా అందంగా రంగవల్లులు వేస్తోంది. వల్లబ్ సాంబ్రాణీలు వెలిగించి తులసి కోట కింద గూట్లో దీపం పెడుతున్నాడు.

ఏవండీ! వింటున్నారా! వల్లబ్ మిలటరీలో చేరుతున్నాడట! మీరు ఒక్కసారి వాసుతో చెప్పి, వద్దని వారించండి రుక్మిణి చేతి మీద తడుతుంటే గతంలోంచి వర్తమానంలోకి వచ్చాడు క్రిష్ణ

రుక్మిణి నాకీ విషయం ముందే తెలుసు నేను వాసును అడిగితే ఏమంటాడో తెలుసా!

'జాతస్య మరణం ధ్రువం!' మనిషికి చనిపోయే యోగం ఉంటే ఏ ఉద్యోగం చేస్తున్నా ఎప్పుడైనా ఎక్కడైనా పోతాడు. మిలటరీలో ఉద్యోగం అయితే పోతాడు బయట ఉద్యోగం అయితే చనిపోడు అన్న గ్యారెంటీ వుందా? అంటాడు. రమ కన్న తల్లి కాబట్టి, సహజంగా కొద్దిగా బాదగా ఉంటుంది. కాని నాలుగురోజుల్లో ఆశ్రమం నుంచి ఓ ఆడ పిల్లని దత్తతకి తీసుకొని వాసు ఇంటికి తెచ్చుకోబోతున్నాడు. ఆ అమ్మాయిని పైలెట్ ఆఫీసర్ చేస్తాడట.

క్రిష్ణారావు మాటలకి 'ఆ' అంటూ రుక్మిణి నోరు తెరిచి విస్తూ పోతుంటే, ఇంటర్ బైపిసి చదువుతున్న అతని చిన్న కూతురు అప్పుడే లోపలికి వస్తూ.

ఇప్పుడే వాసు మామయ్య వాళ్లింటికి వెళ్లాను. నాన్నా, నేను కూడా వల్లబ్స్ లాగే మిలటరీలో చేరి మిలటరీ డాక్టర్ని అవుతాను. ఉద్విగ్నంగా అంది. రేపటి తరం ఆత్మవిశ్వాసాన్ని కళ్లారా చూస్తుంటే క్రిష్ణారావు గుండె ఆనంద సముద్రమైంది.

వాసుదేవ్ లాంటి మిత్రుడు సహజీవనంలో తన జీవితం ధన్యమైందనిపించింది. ఏ భారతీయుడైన భారత పౌరుడిగా తన వంతు ధర్మాన్ని సక్రమంగా నిర్వహిస్తే, సమైకంగా వుంటే ఈ దేశం వైపు కన్నెత్తి కూడా శత్రువులు భయపడతారని చరిత్ర ఋజువు చేస్తోంది. గాంధీజీ అహింసా వాదం, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు పట్టుదల, లాల్‌బహదూర్ శాస్త్రి నిరాడంబరత, నేతాజీ పౌరుషం, ఇందిరాగాంధీ ధైర్యం నేటి తరానికి నరనరాల్లో ఇంకి పోయేలా ప్రతీ భారతీయుడు తన పిల్లలకి నిత్యం నూరిపోయాలి. స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులకి, అమర జీవులకి, ఈ దేశపు పౌరులుగా, భరతమాత ముద్దు బిడ్డలుగా మనం ఇవ్వగలిగే చిన్న నివాళి ఇదొక్కటే! అంకంటే పెద్ద త్యాగాలు, ఈ దేశానికి మనమేమీ చేయనక్కరలేదు ఇదొక్కటే చాలు.

వాసుదేవ్ మాటలు తూటాల్లా గుండెల్లో మారు మ్రోగుతూంటే, అలాగే చిన్న వేరీ గుడ్ డేసిసన్ తప్పకుండా మిలటరీలో చేరుదువుగాని అంటూ అభినందనగా కూతురును భుజం తట్టాడు క్రిష్ణారావు.

ఒరేయ్ క్రిష్ణా పొట్ట నింపుకోవటానికి పట్టడన్నం చాలురా! కోట్లు మూట కట్టుకుని బ్యాంకుల్లో దాచుకొని ఏం సాధిస్తాం! చస్తూ అది కట్ట కట్టుకొని మనతో తీసుకు పోగలమా? చెప్పు?? పెరట్లో ఉన్న అరిటా కుని కోసుకుని ఇంత వేడన్నం కడుపునిండా తింటే ఈ రోజు గడిచిపోతుంది?? అది చాలురా!!